ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 02 అక్టోబరు, 2026 | పేజీలు : 08

# 4న కరీంనగర్‌కు అమిత్ షా రాక



వివరాలు మెయిన్‌లో...

# అంగన్ వాడీలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నాం

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**ప్రజాపక్షం/ కొత్తపలి:** చిన్నారులకు భోజనం పెట్టే కేంద్రాలకే పరిమితం చేయకుండా పోషణతో పాటు ఆరోగ్యం, ప్రీ–స్కూల్ విద్య, డిజిటల్ మానిటరింగ్ అద్భుత సౌకర్యాలను కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అందిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా 2 లక్షల అంగన్‌వాడీలను 'సాక్షమ్ అంగన్‌వాడీ'లుగా ఆధునికీకరించే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. మోదీ 12 ఏళ్లలో అంగన్‌వాడీలు, చిన్నారుల పోషణ, గర్భిణీలు–బాలింతల పోషకాహారం కోసం ఏకంగా 1 లక్షా 77 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను ఖర్చు చేసినట్లు వివరించారు. కరీంనగర్ లోని తీగలగుట్ట పల్లిలో బీజేపీ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో ''అంగన్ మిలన్ సేవా'' పేరుతో కార్యక్రమం నిర్వహించింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు నిర్మలారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం పదార్థాలను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించారు. అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు, కార్యకర్తలు పిల్లలకు అందిస్తున్న సేవలను కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావుతో కలిసి తీగలగుట్టపల్లి 2వ డివిజన్ లోని చంద్రపురి కాలనీ ప్రాంతంలో రూ. 65.30 లక్షల యూఐడీఎఫ్ నిధుల అంచనా వ్యయంతో చేపట్టనున్న డ్రైన్ పైప్ లైన్ , సి.సి. రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఎంపీపీఎస్, జిల్లా పరిషత్ పాఠశాలలో రూ.1.05 కోట్ల నిధుల అంచనా వ్యయంతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

## బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేసిన మున్సిపల్ సిబ్బంది



ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం / చెన్నూరు :** చెత్తాచెదారంతో పేరుకుపోయిన స్థానిక బస్టాండు పరిసరాలను మున్సిపల్ సిబ్బంది గురువారం శుభ్రం చేశారు. బస్టాండు దుస్థితిపై ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించారు. సిబ్బందితో కలిసి బస్టాండు పరిసరాల్లోని బురద గుంతలను పూడ్చి చెత్తను ఊడ్చివేశారు. ఈ సందర్భంగా శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ బస్టాండు పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుతామని, పందుల సంచారంపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బస్టాండు పరిశుభ్రత అందరి బాధ్యత అని, ప్రయాణికులు, దుకాణదారులు చెత్తను బుట్టల్లోనే వేసి సహకరించాలని కోరారు.

## జర్నలిస్టుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు గురువారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను కలిసి హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీకాంత్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సన్మానించారు.

## వేగవంతంగా అభివృద్ధి పనులు



వివరాలు మెయిన్‌లో...

## 'నిర్మల్'లో శ్రీలీల, ఐశ్వర్య రాజేష్ హల్‌చల్

'సిబియస్' ప్రారంభించిన ఐశ్వర్య రాజేష్



'చెన్నై షాపింగ్ మాల్' ప్రారంభించిన శ్రీలీల



వివరాలు మెయిన్‌లో...

## హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్టు



వివరాలు మెయిన్‌లో...

# పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తేవాలి



**ప్రజాపక్షం/ధర్మపురి :**ప్రభుత్వం వెంటనే పిఆర్‌సిని ప్రకటించి, ఉద్యోగులు,ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న అన్ని డిఎలను పూర్తిగా చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాయకులు డిమాండ్ చేశారు.తపస్ ధర్మపురి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నేరెళ్ల, తిమ్మాపూర్, రాయపట్నం తదితర గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తపస్ జిల్లా బాధ్యులు బండి మహేష్, కాశెట్టి రమేష్ మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు.317 జీవో వల్ల నష్టపోయిన బాధితులకు జిఒ 190 ద్వారా సత్వర న్యాయం చేయాలని,సిపిఎస్ విధానంపై ఏర్పాటు చేసిన కమిటీని త్వరగా నియమించి మూడు నెలల్లోగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగాకెజిబివి ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ కేటాయించి, వారి సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను చెల్లించాలని, ప్రీప్రైమరీ ఇన్స్‌పెక్టర్లు, ఆయాలకు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని సూచించారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, డిఎస్‌సి2008 కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం అందించాలని డిమాండ్ చేశారు.డిప్యూటేషన్ విధానాన్ని రద్దు చేసి, అవసరమైన చోట విద్యా వాలంటీర్లను నియమించాలని తపస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షుడు బోరపురెడ్డి శ్రీనివాసరావు,మండల ప్రధాన కార్యదర్శి మారంపెల్లి రాజేష్,కనపర్తి సంతోష్, కాశెట్టి శ్రీనివాస్,శీలం రాజేష్,చల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయం వద్ద ట్రాన్స్‌ఫార్మర్ తరలింపు

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం రామన్నపేట హనుమాన్ ఆలయం సమీపంలో సుమారు 20 ఏళ్లుగా ప్రమాదకరంగా ఉన్న 100 కెవిఎవిద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం మరోచోటుకు తరలించారు.ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉండటంతో దానిని మార్చాలని పలువురు గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన రామన్నపేట విద్యుత్ శాఖ ఎఇ ఆకునూరి శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకుని,లైన్‌మెన్ కృష్ణహరితో కలిసి ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించేలా చర్యలు చేపట్టారు.దీంతో సమస్య పరిష్కారం కావడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఎఇ శ్రీనివాస్,లైన్‌మెన్ కృష్ణహరికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఓడేడ్ దళిత నాయకులు

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు గురువారం హైదరాబాదులో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలోని దళితుల సంక్షేమం,అభ్యున్నతికి ప్రభుత్వం తరపున ప్రత్యేక కృషి చేయాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు.అనంతరంఓడేడ్ గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా గ్రామంలో దళితవాడల అభివృద్ధికి,మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా ఎస్సీ నిధులు కేటాయించాలని వారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వినతి పత్రం అందించి, దళితుల సమస్యల పరిష్కారానికి,గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఓడేడు గ్రామ యూత్ అధ్యక్షుడు రత్న నాగరాజు,కాంగ్రెస్ పార్టీ దళిత సీనియర్ నాయకులు రత్న కొమురయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డు సభ్యులు రత్న రవీందర్,శంకర్,శ్రీనివాస్ తో పాటు దళిత నాయకులు ఉన్నారు.

# అటవీ భూముల రక్షణకు సహకరించాలి

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** గత 50 సంవత్సరాలుగా ఓబులాపూర్ తండా గ్రామాలకు చెందిన అటవీ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అటవీ భూముల రక్షణకు సహకరించాలని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావుకు ఓబులాపూర్, ఓబులాపూర్ తండా గ్రామస్తులు కోరారు. ఈమేరకు గురువారం మర్యాదపూర్వక కలిసి ఓబులాపూర్, మల్లాపూర్ ,రత్నాపూర్, గ్రామాల మధ్య ఉన్న వివాదాస్పదంగా ఉందని ఇందులో ఉన్న కొన్ని సర్వే నెంబర్ల లలో భూములు కబ్జా చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని, వివాదం కోర్టు పరిధిలో ఉన్నందున ఈ భూముల సాగుపై ఎలాంటి అనుమతులు అధికారులు తోడ్పాటు అందించాలని త్వరగా కోరగా సానుకూలంగా స్పందించి గ్రామస్తులకు అండగా ఉంటామని తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల సర్పంచ్ తోట మాధురి రాజారెడ్డి, లకావత్ కాంతి జవహర్లాల్,వి ఎస్ ఎస్ చైర్మన్ బాజాగౌడ్ వైస్ చైర్మన్ పల్లె శేఖర్,సభ్యులు శ్రీనివాస్,రాంచందర్ చిన్నారెడ్డి,తదితరులు ఉన్నారు.

# కేంద్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బాలకృష్ణ

**ప్రజాపక్షం/జగిత్యాల :** సర్ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ రాజీనామా చేయాలనిసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు లెల్లల బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యలను తీవ్రంగా ఖండిస్తూ సిఇసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల కలెక్టరేట్ ఎదుట సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ ,న్యూ డెమోక్రసీ పార్టీల నాయకులు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూదేశవ్యాప్తంగా తొలగించిన 13 కోట్ల ఓటర్లను పునరుద్ధరించాలని, సర్ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.భారత ఎన్నికల కమిషన్ అనేది స్వేచ్ఛగా,నిష్పాక్షికంగా ఎన్నికలను నిర్వహించే కీలకమైన బాధ్యత కలిగిన రాజ్యాంగబద్ధమైన సంస్థ అని పేర్కొన్నారు. అనంతరం తమ డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ రాజ గౌడ్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, కార్యవర్గ సభ్యుడుఎండి ముఖ్రం ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు చింత భూమేశ్వర్,ప్రజా సంఘాల నాయకులు గుడిసెల విజయ్,గుండారపు ధర్మయ్య ఉన్నారు.

# నూతన ఎస్ఐగా కుమారస్వామి

**ప్రజాపక్షం/పెగడపల్లి :** పెగడపల్లి మండల నూతన ఎస్ఐగా కె కుమారస్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఇ కిరణ్ కుమార్ బదిలీపై జగిత్యాల టౌన్ కు వెళ్ళగా,జగిత్యాల డిఎస్‌బిలో విధులు నిర్వహిస్తున్న కే కుమారస్వామి ఇక్కడికి బదిలీ పై వచ్చారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**ప్రజాపక్షం/రామగిరి :** గురువారం రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ అట్టే తిరుపతి రెడ్డి తండ్రి కీర్తిశేషులు అట్టే చంద్రయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి,మాజీ సర్పంచ్‌లు తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు,మాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,ఆదివారం పేట గ్రామ శాఖ అధ్యక్షులు మైదం బుచ్చయ్య,మాజీ ఎంపీటీసీ కన్నూరి నర్సింగరావు,తదితరులు పాల్గొన్నారు.

# మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల పంచాయతీ కార్యదర్శులందరూ కలిసి గురువారం ఒక ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు .ఈ సమావేశంలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .మండలం పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా బొమ్మెల నరేష్ (రాఘవపట్నం ),ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి విక్రమ్ (చిల్వాకోడూర్ ),ఉపాధ్యక్షురాలు స్రవంతి,కోశాధికారి విజయ్ ,మీడియా కో ఆర్డినేటర్ జీవన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేష్ ,జాయింట్ సెక్రటరీ సిహెచ్ తిరుపతి.ఈసీ సభ్యులుగా తిరుపతి ,వేణి ,మణికంఠ ,శిరీష లను ఎన్నుకోవడం జరిగింది .ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మెల నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు మండలంలోని పంచాయితీ కార్యదర్శులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .పంచాయితీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి,వారి హక్కుల సాధనకు తాను ఎల్లప్పుడూ ముందుండి నూతన కార్యవర్గంతో కలిసి నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు .అందరిని కలుపుకుంటూ సంఘాన్ని బలోపేతం చేస్తానని స్పష్టం చేశారు.ఈ నూతన కార్యవర్గ ఎన్నికల కార్యక్రమంలో మండలంలోని పంచాయితీ కార్యదర్శు లందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు తోటి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శు లందరూ పాల్గొన్నారు.

# యాదవ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్ యాదవ్

**ప్రజాపక్షం/అంతర్గాం :** అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో గురువారం నిర్వహించిన సమావేశంలో యాదవ సంఘం అంతర్గాం మండల నూతన కమిటి అధ్యక్షుడిగా పెద్దంపేటకు చెందిన పుట్ట శ్రీనివాస్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత 18 ఏళ్లుగా యాదవ సంఘం కోసం ఆయన చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా కమిటి ఈ నిర్ణయం తీసుకుంది. కమిటి ఉపాధ్యక్షుడిగా దారవేని రాజయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, ప్రధాన ర్యదర్శిగా గోపు చంద్రయ్య యాదవ్, యువజన అధ్యక్షుడిగా సంకరి అనిల్ యాదవ్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా కొమ్ము కుమార్ యాదవ్, యువజన ప్రధాన కార్యదర్శిగా దారవేణి ప్రశాంత్ యాదవ్‌లను ఎన్నుకున్నారు. యాదవుల సంక్షేమానికి కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి శ్రీనివాస్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటికి ఉమ్మడి రామగుండం మండల మాజీ వైస్ ఎంపీపీ ఆవుల గోపాల్ యాదవ్, ఇస్సంపేట సర్పంచి దారవేణి సాయికుమార్, విలేజి అంతర్గాం సర్పంచి దారవేణి జ్యోతి పరమేశ్వర్, ఉప సర్పంచి కొండ మహేష్ యాదవ్‌లతోపాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# వాటర్ ట్యాంక్ పరిసరాల శుభ్రం

**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామంలో ఉన్న గ్రామ వాటర్ ట్యాంక్ పరిసరాలను సర్పంచ్ మెంగని సమత తిరుపతి ఆధ్వర్యంలో గురువారం జేసీబీతో పూర్తిగా చదును చేయించారు.వాటర్ ట్యాంక్ ఆవరణలో గత కొన్ని రోజులుగా పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు విపరీతంగా పెరిగిపోవడంతో ట్యాంక్ వద్దకు వెళ్లేందుకు ఇబ్బందిగా మారింది.ఈ నేపథ్యంలో సర్పంచ్ జేసీబీ సహాయంతో ఆ పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించి,స్థలాన్ని చదును చేశారు.నీటి సరఫరా కేంద్రం వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,దీనివల్ల వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# వృద్ధుల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

## డిసిపి రామ్ రెడ్డి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** సీనియర్ సిటిజన్లు పోలీస్ స్టేషన్లకు ఏదైనా పనిమీద వచ్చినప్పుడు వారికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, వారి సమస్యలను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని డీసీపీ రామ్‌రెడ్డి తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనిజ కోయిర్కర్‌తో కలిసి డీసీపీ రామ్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లకు వచ్చే సీనియర్ సిటిజన్ల పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌లో ఎక్కడైనా ఇబ్బంది ఎదురైతే 112కు లేదా నేరుగా తనకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపారు.జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చే వృద్ధుల సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ సకాలంలో పరిష్కారం చూపేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని అన్నారు. సీనియర్ సిటిజన్స్ చట్టాన్ని ఉపయోగించి తెలంగాణలో పిల్లల పేరున రిజిస్ట్రేషన్ చేసిన భూములను రద్దు చేసి, తిరిగి వృద్ధ తల్లిదండ్రుల పేరున రిజిస్ట్రేషన్ చేసిన సందర్భాలు పెద్దపల్లి జిల్లాలోనే చోటుచేసుకున్నాయని డీసీపీ తెలిపారు. ఇప్పటివరకు పెద్దపల్లి జిల్లాలో ఇలాంటి రెండు సందర్భాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, తిరిగి వృద్ధ తల్లిదండ్రుల పేరున నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వృద్ధుల హక్కులు, సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు ఇది నిదర్శనమని డీసీపీ తెలిపారు.వృద్ధులను గౌరవించే కుటుంబాలు మంచి ఫలితాలను పొందుతాయని తెలిపారు. బస్‌స్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు తదితర ప్రాంతాల్లో అనాథలు లేదా ఆదరణ లేని వృద్ధులు కనిపిస్తే వారిని గుర్తించి ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తరలించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం వయోవృద్ధులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ కృష్ణమూర్తి, డీఆర్‌డీఏ కాళిందిని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర, కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, రిటైర్డ్ జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, రిటైర్డ్ బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్‌లో..స్వచ్ఛతా పక్వాడా!

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఇందులో భాగంగా 'ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్' కార్యక్రమం కింద రైల్వేస్టేషన్ ఫ్లాట్‌ఫామ్‌లు, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ హెల్త్ ఇన్స్‌పెక్టర్ పి.రాజిరెడ్డి, సూపర్‌వైజర్ సంజయ్, కట్టా స్వామి, మల్లేష్, శంకర్, రాధిక, జ్యోతి, దేవమ్మ, స్వరూప, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టిన లారీ

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సమీపాన గురువారం టిప్పర్ లారీ రోడ్డు పక్కన ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీ కొట్టింది. దీంతో స్తంభం విరిగి రోడ్డు మధ్యలో ఒరిగిపోవడంతో ఇరువైపుల వాహనాల రాకపోకలకు, విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గ్రామ సర్పంచి పెద్దపల్లి తిరుమల వెంటనే విద్యుత్తు శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు పునరుద్ధరణ పనులు చేపట్టారు. విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. విరిగిన స్తంభాన్ని తొలగించారు. కొత్త స్తంభం ఏర్పాటు చేసి తీగలు లాగి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు.

# అక్షయ మహిళా కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే 'ఆరేలియా' వేడుకలు

**ప్రజాపక్షం /కరీంనగర్ టౌన్:** కరీంనగర్ లోని అక్షయ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు "ఆరేలియా.. ది గోల్డెన్ బిగిన్నింగ్ " పేరిట గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సంబరాలకు శాతవాహన యూనివర్సిటీ ఓఎస్డీ ప్రొఫెసర్ డా. డి. హరికాంత్ ముఖ్య అతిథిగా, విట్టీ (విట్టీ) జూనియర్ కళాశాల చైర్మన్ జె. ప్రభాకర్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన తో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా. డి. హరికాంత్ మాట్లాడుతూ డిగ్రీ అంటే కేవలం సర్టిఫికెట్ సాధించడం మాత్రమే కాదని, వ్యక్తిత్వ వికాసంతో కూడిన విలువల విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని విద్యార్థినులకు మార్గదర్శనం చేశారు. గౌరవ అతిథి జె. ప్రభాకర్ మాట్లాడుతూ.. చదువుకునే అవకాశం కల్పించిన తల్లిదండ్రులు, మార్గదర్శనం చేసే గురువుల పట్ల సదా కృతజ్ఞత భావంతో ఉండాలన్నారు. ఒక కుటుంబంలో మహిళ ఉన్నత విద్యావంతురాలైతే, ఆ కుటుంబంలోని తదుపరి తరాలన్నీ ప్రగతి బాటలో పయనిస్తాయని పేర్కొన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో నెగ్గుకురావాలంటే పాఠ్యపుస్తకాల చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్ పరిజ్ఞానం, సోషల్ మీడియా వినియోగం, క్రీడలు, సృజనాత్మకత వంటి అంశాల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. చదువు పూర్తయ్యాక కేవలం ఉద్యోగార్థులుగా మిగిలిపోకుండా, పారిశ్రామిక ఆలోచనలతో నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినులు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద, సినీ నృత్యాలు, సంగీత విభావరి, వినోద కార్యక్రమాలు సభికులను విశేషంగా అలరించాయి. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# బిసిల రక్షణ చట్టం తేవాలి

**ప్రజాపక్షం / హుజురాబాద్:** బిసి జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ రక్షణ చట్టం గురించి గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలో స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి జెఏసి గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందెల వెంకన్న మాట్లాడుతూ స్వాతంత్ర్య సిద్ధించి 79 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి బిసిలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉండడమే కాకుండా అనుకున్నంత స్థాయిలో ఎదగకపోవడం పట్ల తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన బీసీ రక్షణ చట్టం తెలంగాణ రాష్ట్రంతో పాటు భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో తీసుకువచ్చి బీసిల పైన దాడులు జరగకుండా బీసీ రక్షణ చట్టాన్ని దేశమంతటా అమలు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పన్యాల శివాజీ, హుజురాబాద్ జేఏసి ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, ఆకుల సదానందం, ఉపాధ్యాయులు కొలిపాక క్రాంతి కుమార్, మామునూరి ప్రవీణ్ కుమార్, తాళ్లపల్లి రమేష్ తదితరులు ఉన్నారు.

# ఆటో డ్రైవర్ కుమార్తె చదువుకు చేయూత

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం ఆటో యూనియన్ జెఏసి నాయకుడు ఎస్.కె.జబ్బార్ కుమార్తె పైచదువుల కోసం ఆర్థిక సహాయం కోరగా, ఆటో సేవా సమితి అధ్యక్షుడు కదార్ల శ్రీధర్ ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి రూ.10,000 సహాయం అందించారు. గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలాడి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ మొత్తాన్ని విద్యార్థిని కుటుంబానికి అందజేశారు. హరీష్‌రెడ్డి నిస్వార్థంగా పేదలకు అండగా ఉంటున్నారని, రానున్న రోజుల్లో రామగుండం ఎమ్మెల్యేగా గెలిచి మరిన్ని సేవలు అందించాలని ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు ఎండి.అన్ను, మడిపెద్ది రమేష్, నారుమళ్ల రమేష్, బండి రాజులు ఆకాంక్షించారు.

# మంత్రి శ్రీధర్ బాబు చొరవతో ఎల్ఓసి చెక్కు మంజూరు

**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల గట్టయ్యకు వైద్య సహాయం అందింది.అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గట్టయ్య పరిస్థితిని తెలుసుకున్న మంత్రి, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా 1,25,000 ఎల్ఓసి చెక్ మంజూరు చేయించారు.ఈ ఎల్ఓసీ



పత్రాన్ని హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గట్టయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టసమయంలో ఆదుకున్న మంత్రి శ్రీధర్ బాబుకు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం కి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొద్ద బాలాజీ కి, గ్రామ సర్పంచ్ అన్న పూర్ణ ఉపేందర్ లకు గట్టయ్య కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

# గతనెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన జి.ఎం

**ప్రజాపక్షం/రామగిరి :** సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలనురామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్వోటుజియం బండిసత్యనారాయణ గురువారం జీ.యం కార్యక్రమంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించారు.రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 2.30 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.50 లక్షల టన్నులు అనగా 65 శాతం బొగ్గు ఉత్పత్తి, తో పాటు, కంపనీ షావల్స్ కు నిర్దేశించిన 08.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను, 7.42 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 93 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, ఆఫ్ లోడింగ్ కు నిర్దేశించిన 13:00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి లక్ష్యానికి గాను 9.84 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 76 శాతం మట్టిని వెలికితీయడం జరిగిందన్నారు.అదేవిధంగా 3.67 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఆగస్టు నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 0.30 లక్షల టన్నుల లక్ష్యానికి గాను,0.60 లక్షల టన్నులు అనగా 201 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.90 లక్షల టన్నులు అనగా 45 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిం



దన్నారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు.అనంతరం అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు సెప్టెంబర్ నెలలో నిర్దేశించిన 15,300 టన్నుల లక్ష్యానికి గాను 14,224 టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.4వ ప్యానెల్ తయారీ పనులు కొనసాగుతున్నాయని, త్వరలోనే పనులు పూర్తి చేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి ఉద్యోగులందరూ కృషి చేయాలన్నారు.అలాగే ఉద్యోగులు చాలా మంది గైర్హాజరు అవుతున్నారని, గైర్హాజరు కాకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ఐ ఇ డీజీఎం బి.టి.మురళీ కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై పియం యండి.ఆసిఫ్,పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించిన బిజెపి ఒబిసి మోర్చా అధ్యక్షుడు

**ప్రజాపక్షం/ జమ్మికుంట:** ప్రధానమంత్రి సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో సత్యసాయి సదన్ మానసిక వికలాంగుల పాఠశాలలో గురువారం పండ్ల పంపిణీ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ పాల్గొని మానసిక వికలాంగుల పిల్లలకు పండ్లు పంపిణీ చేస్తూ ఆరోగ్యకరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వారి పట్ల అన్యోన్య ఉంటూ మానవ సంబంధాలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బచ్చు శివకుమార్, టంగుటూరి రాజ్ కుమార్, పొన్నగంటి రవికుమార్, సతీష్, దయ్యాల ప్రభాకర్, ఎండి నసీరుద్దీన్, సిరియాల విజయ్, యమసాని సమ్మయ్య, కడెం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరనున్న ప్రధాన రోడ్డు విస్తరణ కల

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని బసంత్‌నగర్ నుంచి ఈసాలతక్కళ్లపల్లి వరకు నూతనంగా నిర్మిస్తున్న రెండు వరుసల ప్రధాన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ప్రత్యేక చొరవతో చేపట్టిన ఈ రోడ్డు పనులు ఇప్పటికే సగానికిపైగా పూర్తయ్యాయని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే బసంత్‌నగర్, ఈసాలతక్కళ్లపల్లి పరిసర గ్రామాల ప్రజలకు, సిమెంటు కర్మాగార కార్మికుల రాకపోకలకు మరింత సులభతరం కానుందన్నారు. రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేసి దసరా పండుగ నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

# సుల్తానాబాద్ రూరల్ మండల దళిత మోర్చా అధ్యక్షుడిగా వరికిల్ల

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ రూరల్ మండల దళిత మోర్చా అధ్యక్షుడిగా చిన్నబొంకూర్ గ్రామానికి చెందిన వరికిల్ల నాగభూషణంను నియమించినట్లు బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన దళిత మోర్చా మండల అధ్యక్షులు వరికిల్ల నాగభూషణం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన బిజెపిపెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు మచ్చ విశ్వాస్, బిజెపిసుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ,దళిత సమాజ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నాగభూషణం పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు.

# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్



**ప్రజాపక్షం/–నిజామాబాద్ :** జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం బాధ్యతలు స్వీకరించారు. రెండు నెలల పాటు కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రసూతి సెలవులో ఉండగా నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఇన్‌చార్జి కలెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. సెలవు ముగిసిన మీదట కలెక్టర్ ఇలా త్రిపాఠి తిరిగి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.

# ఎఐటియుసిపై విమర్శలు చేయడం సరైంది కాదు

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** సింగరేణిలో చందా డబ్బుల కోసం లొల్లి చేసుకుని, యాజమాన్యం వద్ద గుర్తింపు కోసం రెండు వర్గాలుగా చీలిన టిబిజికెఎస్ యూనియన్, ఎన్నికల సమయంలో ఎర్రజెండా ఎఐటియుసి మద్దతు వల్లే గుర్తింపు పొందిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. సింగరేణి లో 11 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క అగ్రిమెంటును కూడా సరిగా చేయకపోవడంతో కార్మికులు టిబిజికెఎస్‌ను తిరస్కరించి ఎఐటియుసిని గెలిపించారని, కార్మికుల హక్కులను తాకట్టు పెట్టిన టిబిజికెఎస్ ఇప్పుడు ఎఐటియుసిని విమర్శించడం సరైంది కాదన్నారు. సింగరేణిలో నేడు కార్మికవర్గం అనుభవిస్తున్న ప్రతి హక్కు ఏఐటీయూసీ పోరాటాలు, ఉద్యమాలు, సమ్మెలు చేసి సాధించినదేనని గుర్తు చేశారు. కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఎఐటియుసికృషి చేస్తున్న విషయం వారికి కనపడటం లేదా అని ప్రశ్నించారు. యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో కార్మికులకు ఇచ్చిన హామీల అమలు కోసం నిలదీయడం జరిగిందని, యాజమాన్యం నిర్లక్ష్యం వహించడంతో 31 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చి, ఆగస్టు 27న 24 డిమాండ్లపై ఒప్పందం చేసుకోవడం జరిగిందని, దానికి సంబంధించిన సర్క్యులర్లు త్వరలోనే వస్తాయని తెలిపారు.2014 నుంచి 2023 వరకు రాష్ట్రంలో మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ జోక్యంతో సింగరేణికి 26 వేల కోట్ల బకాయిలు పెట్టారని, వాటిని ఎందుకు మీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఇప్పించలేకపోయారని ప్రశ్నించారు. సింగరేణి పరిరక్షణ కోసం, కార్మికుల హక్కుల సాధన కోసం ఎఐటియుసి ఎర్రజెండా సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడిన టిబిజికెఎస్ ఎఐటియుసిని విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు.

# యాదవ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్ యాదవ్

**ప్రజాపక్షం/అంతర్గాం :** అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో గురువారం నిర్వహించిన సమావేశంలో యాదవ సంఘం అంతర్గాం మండల నూతన కమిటి అధ్యక్షుడిగా పెద్దంపేటకు చెందిన పుట్ట శ్రీనివాస్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత 18 ఏళ్లుగా యాదవ సంఘం కోసం ఆయన చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా కమిటి ఈ నిర్ణయం తీసుకుంది. కమిటి ఉపాధ్యక్షులుగా దారవేని రాజయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గోపు చంద్రయ్య యాదవ్, యువజన అధ్యక్షుడిగా సంకరి అనిల్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొమ్ము కుమార్ యాదవ్, యువజన ప్రధాన కార్యదర్శిగా దారవేణి ప్రశాంత్ యాదవ్‌లను ఎన్నుకున్నారు. యాదవుల సంక్షేమానికి కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి శ్రీనివాస్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటికి ఉమ్మడి రామగుండం మండల మాజీ వైస్ ఎంపీపీ ఆవుల గోపాల్ యాదవ్, ఇన్నంపేట సర్పంచి దారవేణి సాయికుమార్, విలేజి అంతర్గాం సర్పంచి దారవేణి జ్యోతి పరమేశ్వర్, ఉప సర్పంచి కొండ మహేష్ యాదవ్‌లతోపాటు పలు వురు శుభాకాంక్షలు తెలిపారు.

## సిర్పూర్ (టి) పంచాయతీ రికార్డుల తనిఖీ

**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలోని రికార్డులను కాగజ్‌నగర్ డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్‌పిఒ) హరి ప్రసాద్, మండల పంచాయతీ అధికారి (ఎంపిఒ) వినోద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీకి మంజూరైన నిధులు, వాటి వినియోగం, చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులను రికార్డులతో సరిపోల్చి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో వెల్లడైన వివరాలతో కూడిన సమగ్ర నివేదికను జిల్లా అదనపు కలెక్టర్ కు అందజేస్తామని డిఎల్‌పిఓ హరి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సిఎం సహాయనిధి ఆసరా

### ఎమ్మెల్యే దండే విఠల్

**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్సీ దండే విఠల్ పేర్కొన్నారు. మండలంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన జనగం భారతి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.17 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు గురువారం బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సముద్రాల రాజన్న, సర్పంచ్ షేక్ ఉస్మాన్, ఉప సర్పంచ్ శేఖర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సిరిపురం సదాశివ్, నాయకులు రాచకొండ కృష్ణ, రమేష్, అత్తహ బెగ్, ఇలియాస్, సంతోష్ పాల్గొన్నారు.

## గుంట్లపేటలో భూముల పరిశీలన

**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** పైలెట్ విలేజ్ సర్వే కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని గుంట్లపేట గ్రామంలో అధికారులు భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నంబర్ 1 నుంచి 10 వరకు గల భూముల హద్దులను రైతుల సమక్షంలో పరిశీలించి రికార్డుల్లో వివరాలు నమోదు చేశారు. గ్రామంలోని భూముల సమగ్ర సమాచారాన్ని పక్కాగా నమోదు చేసేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి చంద్రమౌళి, సర్వేయర్, జిపిఓ షారుక్, రైతులు ప్రభాకర్, భీమయ్య, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ బొగ్గు ఉత్పత్తి భేష్

### జనరల్ మేనేజర్ శ్రీనివాస్

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ఏరియాలో సెప్టెంబర్ నెలలో 99 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి సంతృప్తికర ఫలితాలు నమోదు చేశామని జనరల్ మేనేజర్ ముని గంటి శ్రీనివాస్ తెలిపారు. గురువారం జిఎం కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ లక్ష్యమైన 4,10,000 టన్నులకు గాను 4,07,215 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసినట్లు చెప్పారు. ఎస్ఆర్‌పి 1 గని 106 శాతం, ఆర్‌కె 7 గని 101 శాతం, ఆర్‌కె ఎన్‌టి గని 107 శాతం ఉత్పత్తి సాధించాయన్నారు.

## సాయంత్రం 6 దాటితే ఇసుకమొరం వాహనాలు తగలబెట్టండి : ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

**ప్రజాపక్షం/మాక్లూర్ :** అక్రమ మొరం, ఇసుక రవాణాపై ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి సాయంత్రం 6 గంటలు దాటిన తర్వాత ఇసుక లేదా మొరం తరలించే వాహనాలను పెట్రోల్ పోసి తగలబెట్టాలంటూ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలు స్థానికంగా తీవ్ర కలకలం రేపాయి. మండలంలోని కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కొందరు అక్రమార్కులు రాత్రివేళల్లో యథేచ్ఛగా ఇసుక, మొరం తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా, గ్రామాల్లో రక్షణ లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. పగటిపూట అనుమతులు ఉన్న సమయాల్లో మాత్రమే రవాణా జరగాలని, చీకటి పడ్డాక రోడ్లపైకి వచ్చే అక్రమ వాహనాలను ప్రజలే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా గుట్టలను తవ్వేసి అక్రమంగా మొరం కొన్నేళ్లుగా తరలిస్తున్న అధికారులు మాత్రం అవేమి పట్టనట్లుగా వ్యవహరించటంతో ఎమ్మెల్యే వాహనాలకు నిప్పు పెట్టండనే ఘాటైన వ్యాఖ్యలు చేశారని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యాఖ్యలపై వాహనదారులు, రవాణారంగప్రముఖుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవటం సరైంది కాదని కొందరు అంటుండగా అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఇలాంటి కఠిన నిర్ణయాలు అవసరమని స్థానికులు మద్దతు తెలుపుతున్నారు.



## కనీసవేతనాల జిఓ 6 అమలకు ఉద్యమించండి

### టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ 6 వెంటనే అన్ని రంగాల కార్మికులకు వర్తింపజేయాలని టియుసిఐ ఆధ్వర్యంలో భీమ్‌గల్ మున్సిపల్ కార్యాలయం ముందు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 2026 జూన్ 1 నుంచి అమలు చేయాలని విడుదల చేసి కోటి మంది పైగా కార్మికులకు లబ్ధి పొందుతున్నారని ప్రకటించడం ఈ ప్రకటనలు కాగితాలకే పరిమితమైనారని ఆరోపించారు. ఆనాటి కేసీఆర్ నేటి రేవంత్‌రెడ్డి ప్రభుత్వాలు పారిశ్రామికవేత్తలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు. తప్పు సంపదకి సృష్టికర్తలైన కార్మికులకు పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనాలు జిఓలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం జిఓ 6 అమలు చేయాలని 2530 వరకు అన్ని రంగాల కార్మికుల వద్ద ఆందోళనలు నిర్వహించాలని టీయుసీఐ పిలుపు మేరకు కార్మికులు భాగస్వాములు కావలని కోరారు. కార్యక్రమంలో ఓంకార్, మనోహర్, లక్ష్మీ, పోసాని, మహేందర్, కిషన్, రాజన్న పాల్గొన్నారు.



## నేర రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

### రామగుండం పోలీస్ కమిషనర్ కిశోర్ ఝా

**ప్రజాపక్షం / మందమర్రి :** పారిశ్రామిక ప్రాంతమైన మందమర్రిలో నేరాలు, మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టి నేర రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన మందమర్రి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులు, రిసెప్షన్ కేంద్రం, సిసిటివిఎన్ఎస్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. సిబ్బంది గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పెండింగ్ కేసులు, రౌడీషీటర్ల కదలికలు, పెట్రోలింగ్ విధానంపై సమీక్షించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాత నేరస్థులపై నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైతే గ్యాంగ్ ఫైళ్లు తెరిచి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, మందమర్రి ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## జైపూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడి ఎంపిక ఎప్పుడో?

**ప్రజాపక్షం / జైపూర్ :** స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసి పది నెలలు గడుస్తున్నా జైపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడి ఎంపిక కొలిక్కి రాకపోవడంపై సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీల్లో 15 మందికి పైగా అధికార కాంగ్రెస్ మద్దతుదారులే ఉన్నప్పటికీ నాయకత్వ ఎంపికలో జాప్యం జరుగుతోంది. ప్రధానంగా సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవిని బిసి వర్గానికి కేటాయించాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీరు, రోడ్లు, నిధుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఒక ఉమ్మడి వేదిక లేకపోవడంతో సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీలోని ఈ అంతర్గత విభేదాలపై బిజెపి, బిఆర్ఎస్ శ్రేణులు విమర్శలు గుప్పిస్తున్నాయి. మండలంలో పంచాయతీ పాలన మరింత పటిష్టం కావాలంటే రాష్ట్ర మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి, ఎంపి వంశీకృష్ణ వెంటనే జోక్యం చేసుకుని సమన్వయంతో ఫోరం అధ్యక్షుడిని ఎంపిక చేయాలని మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

### కలెక్టర్ కె.హరిత

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** అనారోగ్యంతో, ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ తో కలిసి ప్రారంభించారు. అత్యవసర సమయాల్లో ప్రమాదాలకు గురైన వారికి, అనారోగ్య బాధితులకు రక్తం అందించి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణాలు నిలవడమే కాకుండా శరీరంలో నూతన రక్తం ఉత్పత్తి అవుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యల పరిష్కారానికి కృషి

### కంది శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మావల:** తెలంగాణ మాదిగ జేఏసీ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. నియోజకవర్గంలోని దళితుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కంది శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మోతె బారికరావు, నక్కరాందాస్, మల్యాల మనోజ్ పాల్గొన్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిడిఒ

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలంలోని బాబాపూర్ గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీఓ గంగుల సంతోష్‌కుమార్ ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు కొనుగోలు కేంద్రాన్ని అందుబాటులో తీసుకోవటానికి ఈనెల 1న ఇట్టి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టితాలు లేకుండా ఐకెపి కొనుగోలు కేంద్రానికి తీసుకరావలని ఎంపీడీఓ కోరారు. మహిళా సంఘాలకు వ్యవసాయాధికారులకు సహకారమందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సమీర్, వ్యవసాయాధికారి లావణ్య, ఉపసర్పంచ్ గోవర్ధన్, చిన్నారెడ్డి, శ్రీనివాస్, గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండలంలోని ముల్లంగి, బోంకన్‌పల్లి, గొట్టుముక్కుల, చిక్లీ, కొత్తపల్లి, గుంజిలి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక సహకార సంఘ చైర్మన్ బూరోళ్ల అశోక్, సర్పంచ్ భూమన్న, ఉపసర్పంచ్ సతీష్ ప్రారంభించి మాట్లాడారు. రైతులకు సకల సదుపాయాలు ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలులో దళారులను నమ్మి మోసపోకూడదని సూచించారు. చైర్మన్ అశోక్, సిబ్బంది అఖిల్, విజయ్, నవీన్, శ్రీధర్, భోజన్న, గోపి, షబ్బీర్ పాల్గొన్నారు.

**భీమ్‌గల్ రూరల్:** మండలంలోని బాబాపూర్ గ్రామంలో గురువారం ఐకెపి ఆధ్వర్యంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీఓ సంతోష్ కుమార్ ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపర్చుకుని మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో లావణ్య, సర్పంచ్ సమీర్, ఉపసర్పంచ్ గోవర్ధన్, చిన్నారెడ్డి, శ్రీనివాస్, గంగాధర్, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎదుట మహిళల ధర్నా

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటించలేదని ఆరోపిస్తూ ఆర్మూర్ మున్సిపాలిటీలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియపై కొందరు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయని, ప్రక్రియ పారదర్శకంగా లేదని ఆరోపిస్తూ గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని మహిళలు డిమాండ్ చేశారు. కేటాయింపులపై పూర్తిస్థాయిలో విచారణ రిపి అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇళ్లు అందించాలని కోరారు. మహిళలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వాటర్ హార్వెస్టింగ్ ఫాండ్ పరిశీలన

**ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి:** నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలంలోని కలిగోట్ గ్రామంలో గురువారం 20 20 వాటర్ హార్వేస్టింగ్ ఫాండ్ అధికారులు పరిశీలన చేశారు. ఈ వాటర్ హార్వేస్టింగ్ ఫాండ్‌ను ఎంపిడిఓ సతీష్ కుమార్ సిబ్బందితో కలిసి పనిచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు

**ప్రజాపక్షం/కెరమెరి :** రైతులు నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి చేయడం ద్వారానే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. మధు అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో నిర్వహించిన కంది విత్తనోత్పత్తి సదస్సులో ఆయన మాట్లాడారు. విత్తనోత్పత్తిలో వేర్పాటు దూరం, కలుపు నివారణ, కల్తీల ఏరివేత, పురుగుల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. స్వయంగా విత్తనోత్పత్తి చేపడితే సాగు ఖర్చులు తగ్గుతాయని ప్యాక్స్ డైరెక్టర్ షేక్ మహమ్మద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిడాం గంగు, విస్తరణ అధికారి ప్రభావతి, ప్యాక్స్ సీఈఓలు రమణ, ఓమాజీ, విజయ్, రైతులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకు శంకుస్థాపన

**ప్రజాపక్షం /కుంటాల :** మండలకేంద్రంలోని వడ్డే ఓబన్న విగ్రహా ఆవిష్కరణకు గురువారం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వడ్డెర ఓబన్న ఒక వ్యక్తి మాత్రమే కాదని, వడ్డెర జాతి ఆత్మగౌరవానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు.సామాజిక వివక్షలు,అన్యాయాల మధ్య వడ్డెర సమాజ హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన మహనీయుడు ఓబన్న అని గుర్తుచేశారు.ఆయన చేసిన త్యాగాలు,ఉద్యమాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.ఆయన్ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జక్కుల గజేంధర్,ఉప సర్పంచ్ పరికిపండ్ల వెంకటరమణ,నాయకులు జుట్టు లక్ష్మణ్, జుట్టు మహేంధర్,మాజీ ఎంపీపీ గజ్జరాం,వేముల ప్రభాకర్, కుంటల్ వాడ్ నగేష్,వడ్డెర సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## బిజెపి బిజెవైఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**ప్రజాపక్షం/భైంసా :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై, బీజేపీ నాయకులపై హిందూ దేవతలపై అవమానకరంగా మాట్లాడిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం భైంసా పట్టణంలోని చత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ భైంసా బిజెపి టౌన్ శాఖ బిజెవైఎం నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.లేకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్ కాంగ్రెస్ మంత్రుల క్యాంప్ ఆఫీస్ గాంధీభవన్ ముట్టడిస్తామని తెలియజేస్తున్నాను ఖబర్దార్ రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము,రావుల పోశెట్టి,ఆకుల రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**ప్రజాపక్షం/దిలావర్ పూర్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బుధవారం రోజున జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాజోనల్ స్థాయి రెస్లింగ్ (కుస్తీ )పోటీలలో పాల్గొన్న రవి 9 వ తరగతి విద్యార్థి స్వర్ణ పతకం సాధించాడు.10 వ తేదీ నుండి సంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపిక కావడం జరిగింది. కబడ్డీ అసోసియేషన్ నిర్వహించిన కబడ్డీ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నవనీత 10వ తరగతి విద్యార్థిని శుక్రవారం నుండి వేములవాడ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో  పాల్గొనడం జరుగుతుంది.వీరికి మండల విద్యాధికారి సదానందం మరియు పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయుడు నాగభూషణం,వ్యాయమ ఉపాధ్యాయుడు గుగ్లావత్.అంబాజీ పిడి పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించండి

### సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌ల ఆవేదన



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** అప్పులు చేసి గ్రామాభివృద్ధి పనులు చేపట్టినా బిల్లులు సమయానికి రాకపోవడంతో వడ్డీల భారం పెరుగుతోందని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ముధోల్ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరైన లోకేశ్వరం మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు తమ సమస్యలను విన్నవించారు.రాష్ట్ర ప్రభుత్వ నిధుల చెల్లింపుల్లో ఆలస్యం జరుగుతున్న మాట వాస్తవమేనని, అయితే నిధులు వెనక్కి పోకుండా కాస్త ఇబ్బంది అయినా పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కేంద్ర నిధుల ద్వారా చేపడుతున్న పనులకు ఏడాదిలోనే బిల్లులు వస్తున్నాయని ఆయన తెలిపారు.

**సమావేశంలో వెల్లువెత్తిన సమస్యలు – ఇందిరమ్మ ఇళ్లు :** తమ ప్రమేయం లేకుండా అధికారులే లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని, అనర్హులకు ఇళ్లు ఇస్తే తమపై నిందలు పడతాయని రాజూరా, పిప్రి సర్పంచులు తెలిపారు.మిషన్ భగీరథ: అబ్దుల్లాపూర్ ట్యాంక్ ఉన్నప్పటికీ, సరిగ్గా పైప్‌లైన్ల నిర్మాణం జరగక పథకం ప్రారంభించిన నాటి నుంచి తాగునీరు అందడం లేదని సర్పంచ్ జయలలిత తెలిపారు.

**విద్యుత్ సమస్యలు :** విద్యుత్ అధికారులు తమ మాట వినడం లేదని కిష్టాపూర్ సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేయగా, సాథ్‌గాం ప్రాంతంలో కొత్త సబ్ స్టేషన్ మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. మండల ప్రత్యేక అధికారి దయానంద్, ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ సూర్యారావుతో పాటు వివిధ శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

# ఉద్యోగ లక్ష్యానికి పోలీస్ శాఖ చేయూత!

### నిర్మల్‌లో 300 మంది యువతకు ఉచిత ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ ప్రారంభం!



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల సాధనలో సరైన దిశానిర్దేశం అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 300 మంది అభ్యర్థులకు ఉచిత ప్రీరిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఐఎఎస్ సహకారంతో, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపిఎస్ ఆధ్వర్యంలో నిర్మల్ పోలీస్ బ్రీఫింగ్ హాల్‌లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపిఎస్ మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగం కేవలం ఒక జీవనోపాధి మాత్రమే కాదని, సమాజానికి సేవలందించే గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణ, సమయపాలన, నిరంతర కృషితో రాత పరీక్షకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిపుణులైన ఫ్యాకల్టీతో ఉచిత తరగతులు నిర్వహించడంతో పాటు, హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం మరియు టీ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. పట్టుదలతో చదివి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, అర్హులైన ప్రతి యువతీయువకులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉంటుందని ఆకాంక్షించారు.ఈ కోచింగ్ సెంటర్‌లో పోలీస్ ఉద్యోగాల రాత పరీక్షకు సంబంధించి సిలబస్ విశ్లేషణ, పరీక్షల విధానం, శారీరక దారుఢ్య మెళకువలు మరియు సమయ నిర్వహణపై నిపుణులైన ఫ్యాకల్టీ సభ్యులు రోజువారీ ప్రత్యేక తరగతులు అందించనున్నారు. ఖరీదైన కోచింగ్ సెంటర్లకు వెళ్లలేని ప్రతిభావంతులైన గ్రామీణ ప్రాంత యువతకు ఈ శిక్షణ ఎంతో ప్రయోజనకరంగా మారనుందని అధికారులు తెలిపారు. ఎలాంటి నిరుత్సాహానికి లోనుకాకుండా స్పష్టమైన లక్ష్యంతో కష్టపడి చదివితే ఉద్యోగ సాధన సులువవుతుందని, శిక్షణార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ మరియు మార్గదర్శకత్వాన్ని ఎప్పటికప్పుడు అందిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భైంసా ఎఎస్‌పి సాయి కిరణ్, ఐపిఎస్, నిర్మల్ డిఎస్‌పి శ్రీనివాస్, సిఐలు కృష్ణ, సమ్మయ్య, ఆర్‌ఐ (అడ్మిన్) రామ్ నిరంజన్, ఎస్ఐలు, ఫ్యాకల్టీ సభ్యులు సత్య ఎర్రగడిన్ల, గంగాధర్, శ్రీకాంత్, కలీం, ఎస్ఐ సంజీవ్, ఆర్ఎస్ఐ రవి, పోలీస్ సిబ్బంది మరియు 300 మంది శిక్షణార్థులు పాల్గొన్నారు.

# వికసిథ్ గ్రామపంచాయతీ ప్రణాళికపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలంలోని కరత్వాడ గ్రామ పంచాయతీ లో సర్పంచ్ దుర్వ విశ్వశ్వర్ రావుఅధ్యక్షతన వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక పై అవగాహన కార్యక్రమంగురువారంనిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథి గాఎంపీడీఓ యల్.రమేష్ హాజరు అయ్యారు.ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గతంలో పై స్థాయిఅధికారులుప్రణాళికలు వేసి నిధులు ఇస్తే వాటితో మనం పనులు చేసుకునే వాళ్ళం కానీ వికసిత్ గ్రామ్ పంచాయతీ ప్రణాళిక (విజిపిపి)ద్వారా మనగ్రామానికి ఏం కావాలో నిర్ణయించుకునే పూర్తి హక్కు మనకే ఇవ్వబడింది మన గ్రామ వాస్తవ అవసరాలు ఏమిటీ మన దగ్గర ఉన్నా వనరులు ఏమిటీ అని మనమే గుర్తించి ఒక పక్క ప్రణాళికనుతయారుచేసుకోవడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియచేసారు. ప్రజల భాగస్వామ్యంతో,సోషల్ మ్యాప్ మరియు రిసోర్స్ మ్యాప్‌ల వల్ల గ్రామంలో ఉన్న వనరులు, లోటుపాట్లను గుర్తించి సుమారు 375 రకాల పనులను ఈ ప్రణాళికలో చేర్చుకునే అవకాశం మనకు ఉంది అని అన్నారు.మన గ్రామ పంచాయతీభవనం,అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు అదనపు గదులు, కాంపౌండ్ వాల్స్,కిచెన్ షెడ్ల నిర్మాణం మరమ్మతులు. నీటి భద్రత  పర్యావరణం,గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూసుకోవడం, ఇంకుడు గుంతల నిర్మాణం, మురుగునీటి కాలువలు వాతావరణ మార్పులను తట్టుకునే పనులు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.మనమందరం బాధ్యతగా భాగస్వాములై, పారదర్శకమైన ప్రణాళికను రూపొందించి,మన గ్రామాన్ని ఒక ఆదర్శవంతమైన, అభివృద్ధి చెందిన వికసిత్ గ్రామ పంచాయతీగా మార్చుకోవాలని తెలియచేశారు ఈకార్యక్రమంలో ఎపిఓ జగ్దేరావు ఇసి మధు పంచాయతీ కార్యదర్శి సమ్రీన్ సుల్తానా టిఎ చంద్రశేఖర్ ఎఫ్ఎ మండాడి  రాము మరియు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్సులు టిఎ లు  గ్రామస్తులు పాల్గొన్నారు.

## వారంలోగా ఇకెవైసి పూర్తి చేయాలి

### కాగజ్‌నగర్ తహసీల్దార్ మధుకర్

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** రేషన్ కార్డుదారుల ఇకెవైసి ప్రక్రియను వారం రోజుల్లో వంద శాతం పూర్తి చేయాలని కాగజ్‌నగర్ తహసీల్దార్ మధుకర్ డీలర్లను ఆదేశించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డీలర్ల వారీగా కార్డుదారుల ఈకేవైసీ, మొబైల్ నంబర్ వాలిడేషన్, మరణించిన వారి పేర్ల తొలగింపు, కొత్త కార్డుల దరఖాస్తుల పురోగతిని పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు వేగవంతం చేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని 27 రేషన్ దుకాణాల వద్ద వచ్చే మంగళవారం నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమవుతుందని తెలిపారు. లబ్ధిదారులు తమ గుర్తింపు కార్డులతో సంబంధిత దుకాణాల వద్ద కార్డులను తీసుకోవాలని కోరారు. నాయబ్ తహసీల్దార్ సరిత, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి దిలేష్, మండల గిర్దావర్లు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న సర్‌ను రద్దు చేయాలి

### వామపక్షాల డిమాండ్!

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** అప్రజాస్వామిక సర్ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని, ఓట్ల గల్లంతును అరికట్టాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి,పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కె. రాజన్న మాట్లాడుతూ సర్ పేరుతో గ్రామీణ పేదలు, కూలీలు,ఆదివాసీలు,దళితులు మరియు మైనారిటీల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు దుర్గం నూతన్ కుమార్, జె.రాజు, ఎం. బక్కన్న,ఆర్. రామలక్ష్మణ్, కె. లక్ష్మి, ఎం.డి. గఫూర్,తదితరులు పాల్గొన్నారు.

## స్వాభిమాన్ వర్మకు జిల్లా బ్యాడ్మింటన్ జట్టులో చోటు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం రాజుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి స్వాభిమాన్ వర్మ బ్యాడ్మింటన్ లో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. లో జరిగిన అండర్  14 బాలుర విభాగం సెలక్షన్లో ప్రతిభ కనబరిచి  జిల్లా జట్టులో చోటు దక్కించుకున్నారు.మంచిర్యాలలో  జరగనున్న జోనల్ మీట్‌కు నిర్మల్ జిల్లా తరఫున ప్రాతినిత్యం వహించనున్నారు.రాజు ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో చోటు దక్కడంతో స్వాభిమాన్ కు అభినందనలు తెలిపారు.

## కమ్యూనిటీ హాల్ ల్లకు నిధులు మంజూరు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని కమ్యూనిటీ హాల్లకి నిధులు మంజూరయ్యాయి ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ  నగర్ తండా  కు 10 లక్షలు నరసింహనగర్ తండా 20 లక్షలు  నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో  నాయకులు రాజేష్ బాబు,మేండే శ్రీధర్,జై సాగర్ రావు,భాస్కర్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజా పక్షం/భైంసా :** భైంసా పట్టణంలోని గణేష్ నగర్  గుజరి గల్లి ప్రాంతంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్త్రాత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్త్రాత్రి స్వయంగా అందజేశారు.మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక వ్యక్తికి నెలకు 5 కిలోల చొప్పున ఇస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం 1 కిలో మాత్రమే ఇస్తూ స్మార్ట్ రేషన్ కార్డు పైన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పోటో వేయకుండా రాజకీయ లబ్ధి పొందడం కొరకు రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు వేయించుకొని స్మార్ట్ రేషన్ కార్డు పేరిట వందల కోట్ల రూపాయలు నిర్వీర్యం చేస్తున్నారని ఆయన అన్నారు. కౌన్సిలర్ దిలీప్ కో  ఆప్షన్ మెంబర్ లింగురాం ,కౌన్సిలర్ ఆమీర్,లబ్ధిదారులు,స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

# పిఎం సూర్య ఘర్‌తో ఇంటింటికీ ఉచిత విద్యుత్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : గృహ వినియోగదారులు రూఫ్ టాప్ సౌర విద్యుత్ (సోలార్)విధానాన్ని సద్వినియోగం చేసుకొని నెలవారీ విద్యుత్ బిల్లుల ారాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని విద్యుత్, బ్యాంకింగ్ శాఖల అధికారులు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన' పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు గురువారం నిర్మల్ పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో 'సేవా సేతు' కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వ హించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నివాస గృహాల నిరుపయోగ స్థలాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సొంత విద్యుత్ ఉత్పత్తితో పాటు విద్యుత్ ఖర్చులను భారీగా తగ్గించుకోవ చ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సబ్సిడీ విధానం, దరఖాస్తు ప్రక్రియ, మరియు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకే లభించే రుణ సదుపాయాలపై సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అర్హులైన ప్రతి వినియోగదారునికి ఈ పథకం ఫలాలు అందేలా విద్యుత్ మరియు బ్యాంకింగ్ శాఖల అధికారులు నిరం తరం సమన్వయంతో పని చేయాలని సూచించారు. సోలార్ ప్లాంట్లు అమర్చుకోవడానికి ఆసక్తి ఉన్నవారికి దర



ఖాస్తు పూర్తి చేయడం నుండి డాక్యుమెంట్ల పరిశీలన వరకు పూర్తి సహాయసహకారాలు అందించాలని, అర్హులకు బ్యాంకులు వేగంగా రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సౌర విద్యుత్ వినియోగం వల్ల సంప్రదాయ విద్యుత్‌పై భారం తగ్గడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొంటూ ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకో వాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో టిజిఎన్ పిడిసిఎల్ డివిజనల్ ఇంజినీర్ (డిఇ) నాగరాజు,జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్‌ఎంబి) రామ్‌గోపాల్,టౌన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఎడిఇ) శ్రీనివాస్‌తో పాటు విద్యుత్ బ్యాంకింగ్ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డుపై మృత్యుపాశాలు.. అధికారుల తీవ్ర నిర్లక్ష్యం!

### పట్టించుకోని అధికారులు

ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారులపై ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రస్తుతం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయి.కాసర్ల గడ్డ బస్టాండు ఆవరణ వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫర్మర్,అలాగే సరస్వతి పాఠశాల మూల మలుపు వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ పిచ్చి మొక్కలు,తీగలు దట్టంగా అల్లుకుపోయాయి.

**ప్రమాదాలు పొంచి ఉన్నా నిర్లక్ష్యం** : దీని వల్ల ఎప్పుడు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ జరిగి పెద్ద ప్రమాదాలు సంభవిస్తాయోనని స్థాని కులు, పాదచారులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.నిత్యం వందలాది మంది ప్రయాణించే ఈ ప్రధాన దారుల్లో ఇంత జరు గుతున్నా..విద్యుత్ శాఖ అధికారులు మాత్రం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థాని కులు మండిపడుతున్నారు.

**అధికారులకు కనిపించడం లేదా?**: ఈ ప్రధాన రహదారి గుండానే విద్యుత్ శాఖ అధికారులు నిత్యం రాకపోకలు సాగిస్తుం టారు. అయినా సరే, వారికి ఈ ట్రాన్స్‌ఫార్మ ర్లకు అల్లుకున్న పిచ్చి మొక్కలు, ప్రాణాంత కంగా మారిన తీగలు కనిపించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఏదైనా పెద్ద ప్రమాదం జరిగితే కానీ అధికారులు స్పందించరా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమా దాలు జరగక ముందే తగు చర్యలు చేపట్టా లని స్థానికులు కోరుతున్నారు.

# ఓట్ల తొలగింపు పేరుతో ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరికాదు

### సిఇసి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఆప్ డిమాండ్!

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : బోగస్ మరియు డూప్లికేట్ ఓట్ల తొలగింపు ప్రక్రియను ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) స్వాగతిస్తుం దని, అయితే ఆ పేరుతో ఒక నిర్దిష్ట వర్గానికి చెందిన ఓట ర్లను లక్ష్యంగా చేసుకుని ఓటు హక్కును తొలగించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఓటర్ల జాబితా నుండి అన్యాయంగా పేర్లు తొలగిం చారని బాధితులు ఆధారాలతో ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు వారి పేర్లను తిరిగి చేర్చకపోవడంపై ఆయన మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో ఉన్న ఓటర్లను చనిపోయిన ట్లుగా లేదా వేరే ప్రాంతాలకు వలస వెళ్లినట్లుగా రికార్డుల్లో చూపిస్తూ ఓటు హక్కును కాలరాస్తుండడంపై ప్రజల్లో తీవ్ర అభ్యంతరాలు, ఆగ్రహం వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన ప్రాథ మిక ప్రజాస్వామ్య హక్కు అయిన ఓటు హక్కును కాపాడా ల్సిన ఎన్నికల సంఘమే వివాదాస్పదంగా వ్యవహరించడం ఆందోళనకరమని సయ్యద్ హైదర్ అన్నారు. ఈ మొత్తం



పరిణామాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.ఈ రకమైన ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను నిరో ధించేందుకు యువత, విద్యార్థి సంఘాలు,పౌర సమాజ కార్యకర్తలు మరియు వివిధ ప్రజా సంఘాలు రాజకీయా లకు అతీతంగా ఏకమవ్వాలని ఆయన పిలుపుని చ్చారు.ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని,దీనికోసం క్షేత్రస్థాయిలో ఐక్యంగా ఉద్యమిం చాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ స్పష్టం చేశారు.

# మాదిగ జాగృతి సంఘం అధ్యక్షుడిగా రమేష్ మహారాజ్ నియామకం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మండలంలోని తొగరాయి గ్రామానికి చెందిన సీనియర్,నాయకులు క్యాదాసి రమేష్ మహా రాజును,జాగృతి సుల్తానాబాద్ మండల అధ్య క్షునిగా ఎన్నికయ్యారు. మాదిగ జాగృతి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఏదుల శంకరయ్య మహారాజ్ నియామకపు ఉత్తర్వు లుజారీ చేశారు. మాదిగ జాగృతి సంఘం జిల్లా అధ్యక్షులు ఎ దుల్ల శంకరయ్య మహా రాజ్,మాదిగ జాగృతి సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఆవునూరి సతీష్ మహారాజ్ నూతన మండల అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్ని కైన జాగృతి సంఘం సుల్తానాబాద్ మండల అధ్యక్షులు క్యాదాశి రమేష్ మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలో మాదిగ జాగృతి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, మాదిగ సమాజ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.సంఘం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానని రమేష్ స్పష్టం చేశారు.మండల స్థాయిలో మాదిగ సమాజ హక్కులు,సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని జిల్లా అధ్యక్షులు శంకర్ సూచిం చారు.నూతనంగా ఎన్నికైన మండల అధ్య క్షులు కాదశి రమేష్ మహారాజ్ నాయక త్వంలో సంఘం మరింత అభివృద్ధి చెందా లని ఆకాంక్షించారు.



# అర్హులైన ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి

### మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య

ప్రజాపక్షం/పెద్దపల్లి : అర్హులైన ఆడబిడ్డలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పెద్దపల్లి మున్సి పల్ చైర్మన్ నూగుల మల్ల అన్నారు.పెద్దపల్లి శాసన సభ్యులుప్ర భుత్వ చీఫ్ విప్ చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు గురువారం రోజున స్థానిక 2,6,21,27 మరియు 30వ వార్డులలో తెలంగాణ ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ కానుక ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ పాల్గొని స్థానిక కౌన్సిలర్ల చేతుల మీదుగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమం, మరియు ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం చేపడు తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ చీరల పంపిణీ ద్వారా మహిళల్లో ఆనందం నెలకొన్నదని, ప్రజలకు అందుబా టులో ఉంటూ ఎమ్మెల్యే విజ్జన్న సహకారంతో పెద్దపల్లి పట్ట ణంలోని 36 వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఇంత చక్కటి కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ కౌన్సి లర్లకు, వార్డ్ ఆఫీసర్లకు,మెప్మా ఆర్పీలకు మరియు వార్డ్ మహి ళలకు ప్రత్యేక ధన్యవాదలు తెలియజేసారు కౌన్సిలర్లు పస్తాము లక్ష్మి జంపయ్య, వెన్నం సుజాత రవీందర్, వునుకొండ సర స్వతి వైకుంఠం,మాక్సుదా బేగం శంశీర్ బేగ్ ,వార్డ్ ఆఫీ సర్లు,మెప్మా ఆర్పీలు మెప్మా ఓబీలు స్థానిక వార్డు మహిళలు, స్థానిక ప్రజలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల స్వయం ఉపాధికి మంత్రి శ్రీధర్‌బాబు చేయూత

### కుట్టుమిషన్ శిక్షణతో ఆర్థిక స్వావలంబన

ప్రజాపక్షం/రామగిరి : మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్న లక్ష్యంతో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేయూత అందిస్తున్నారని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. గురువారం కల్వ చర్ల గ్రామంలోని గోకుల్ నగర్ లో కాంగ్రెస్ సీని యర్ నాయకులు ఓర్రె స్వరూప సదయ్య యాదవ్ ఆధ్వర్యంలో అలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళ లకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా తిరు పతి యాదవ్ మాట్లాడుతూ కుట్టుమిషన్ శిక్షణ మహిళలకు ఇంటి వద్దే ఉపాధి పొందే అవకాశం కల్పిస్తుందన్నారు. శిక్షణలో పొందిన నైపుణ్యంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో రానున్న రోజుల్లో మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలు అందుబా టులోకి రానున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల కృష్ణమూర్తి,ఉపస ర్పంచ్ కస్స మహేందర్,వార్డు సభ్యులు కొట్టే అరుణ వేణు,గోనె రాము,బండ సంపత్, కొట్టే నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లె రామ్మూర్తి, సీనియర్ నాయ కులు వేరవేని రాజమౌళి, మేకల ఓదెలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి ఎన్నికల్లో ఇయు కూటమిని గెలిపించండి

### ఇయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : అక్టోబర్ 9న జరిగే తెలంగాణ ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో (టిఎంయు ఇయు ఎన్ఎంయు) ఐక్య కూటమిని గెలిపించాలని కోరుతూ గురువారం ప్రచారంలో భాగంగా నిర్మల్ డిపో ఆవరణలో నిర్వహించిన ప్రచార సభలో నాయకులు ప్రసంగించారు. ఉద్యోగ భద్రత, ప్రభుత్వంలో విలీనం వంటి కీలక అంశాలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పోరాటం చేయ డానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేది తమ కూటమేనని వారు తెలి పారు. ప్రస్తుతం కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపేలా ఒత్తిడి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు.రాష్ట్ర స్థాయిలో బస్సు గుర్తుకు, అదిలాబాద్ రీజియన్ స్థాయిలో నిచ్చెన గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.కార్మికుల సంక్షేమం, వేతన సవరణ మరియు డిపో పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం ఈ ఐక్య కూటమి నిరంతరం పోరాడుతుందని నాయకులు హామీ ఇచ్చారు. ప్రచార సభ అనంతరం డిపోలోని ప్రతీ విభాగాన్ని సందర్శించి కార్మికులను నేరుగా కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ ఎన్నికల్లో కార్మికులందరూ ఐకమత్యంతో ఓటు వేసి యూనియన్ బలాన్ని చాటాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఇయు వర్కింగ్ ప్రెసిడెంట్ అఫ్సర్ అలీ, రాష్ట్ర కార్యదర్శి సంజీవ్, టిఎంయు అధ్యక్షుడు కార్తిక్ రెడ్డి, కిషన్, గంగాధర్, నిర్మల్ డిపో టిఎంయు , ఇయు అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే ఎస్. పీఎన్ రమేష్, రమేష్, దాస్, నాయకులు శంకర్, రహీమ్, రాజేశ్వర్ మరియు ఇతర ఆర్టీసీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక భద్రత కోసం ప్రజా ప్రభుత్వం కృషి

### కౌన్సిలర్ మంథని నర్సింగ్



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : తెలంగాణ మహిళల ఆర్థిక భద్రత కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని 31 వ వార్డు కౌన్సిలర్ మంత్రి నర్సింగ్ అన్నారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు 31వ వార్డులో గురువారం రోజున ఇందిరమ్మ చీరల పంపిణీ,పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ మంథని నర్సింగ్ పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఇందిరమ్మ చీరల పంపిణీ ద్వారా మహిళల్లో ఆనందం నెలకొన్నదని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కౌన్సిలర్ పేర్కొన్నారు.వార్డు ఇంచార్జ్ అనూష,మెప్మా సిబ్బంది మంజుల తో పాటు వార్డు మహిళలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 4న జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : ఆసిఫాబాద్ జిల్లాలో అక్టోబర్ 11వ తేదీ నుంచి నిర్వహించనున్న 12వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఈనెల 4న సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోఎంపిక పోటీలు నిర్వ హించనున్నట్లు అథ్లె టిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గట్టయ్య తెలిపారు. అండర్ 10, 12, బాలబాలికలకు నిర్వహించ నున్న పోటీల్లో అర్హులైన క్రీడాకారులు అర్హత ధ్రువ పత్రాలతో రిపోర్ట్‌చే యాలని అన్నారు. హైదరాబాద్లో నవంబర్ 14 నుంచి 16వరకు నిర్వ హించనున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఈనెల 4న పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్య దర్శి గట్టయ్య తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు సుల్తానాబాద్ పట్ట ణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉదయం 9 గంటలకు అర్హత పత్రాలతో రిపోర్ట్ చేయాలని ఇతర వివరాల కోసం తాండ్ర ప్రణయ్ 96183 36976 సెల్ నెంబర్ ను సంప్ర దించాలని కోరారు.

## అంగన్‌వాడీ కార్యకర్తకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/గణపురం :** ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదినం సందర్భంగా బిజెపి చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా గణపురం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం 5, కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం అంగన్‌వాడీ ఉత్సవం నిర్వహించారు. బిజెపి మండల కన్వీనర్ మంద మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి హాజరయ్యారు. సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు ఆలూరి కోమల, దుర్గ సుశీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంగన్‌వాడీ కార్యకర్తల సేవలు అభినందనీయమని జన్నె మొగిలి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి మాదాసు మొగిలి, సీనియర్ నాయకులు సోమ దామోదర్, మొగిలి, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కట్కం అశోక్

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మండలంలోని రాపెల్లి కోట గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మోతె రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కట్కం అశోక్ పరామర్శించారు.రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాల మేరకు మోతె రాజయ్య దశదిన కర్మలో పాల్గొని ఆర్థిక సహాయం అందించారు. సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక సర్పంచ్ కల్ల గట్టయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు కాత్రేవుల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో రాజయ్య కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేసారు. అనంతరం కట్కం అశోక్ మాట్లాడుతూ మోతె రాజయ్య కాంగ్రెస్‌పార్టీకి అందించిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుబాల అరుణ శ్రీనివాస్, మైనారిటీ నాయకుడు గఫార్ ఖాన్, సీనియర్ నాయకులు బొగ్గుల తిరుపతి, గుండాల నీలయ్య,కాటవేని రాజ య్య, వార్డు సభ్యులు అట్టం రాజు, గుండాలరాజబాపు, మల్లేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 100 మెగావాట్ల మైలురాయి సాధించిన ఎన్‌డిసిఎల్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** పునరుత్పాదక ఇంధన రంగంలో టీజీ ఎన్పీడీసీఎల్ మరో కీలక మైలురాయిని సాధించింది. పియం కుసుమ్ ఏ పథకం కింద సంస్థ పరిధిలోని మొత్తం 18 సర్కిళ్లలో 100 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించడం గొప్ప విజయమని సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. సౌర విద్యుత్‌కు ప్రాధాన్యతనిస్తూ, పునరుత్పాదక విద్యుత్ దిశగా టీజీ ఎన్పీడీసీఎల్ చేపడుతున్న చర్యలకు ఈ మైలురాయి నిదర్శనమని సీఎండీ పేర్కొన్నారు. రైతుల భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తితో పాటు రైతులకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించడమే పియం కుసుమ్ ఏ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ పథకం ద్వారా రైతులు తమ భూముల్లో సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవడంతో పాటు, ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసే అవకాశం లభిస్తుందని సీఎండీ వివరించారు. తద్వారా రైతుల ఆర్థిక సాధికారతతో పాటు స్థానికంగా పునరుత్పాదక విద్యుత్ లభ్యత పెరగడం, సంప్రదాయ ఇంధన వనరులపై ఆధారపడటం తగ్గడం వంటి ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు.18 సర్కిళ్ల పరిధిలో పియం కుసుమ్ ఏ పథకం అమలులో అధికారులు, ఇంజినీర్లు, సిబ్బంది సమన్వయంతో చేసిన కృషిని సీఎండీ



అభినందించారు. సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత వేగంగా విస్తరించేందుకు అవసరమైన చర్యలను కొనసాగించాలని సూచించారు.ప్రస్తుతం మరో 200 మెగావాట్ల సౌర విద్యుత్ సామర్థ్యం వివిధ దశల్లో ఉందని, రానున్న 3 నుంచి 4 నెలల్లో మొత్తం 300 మెగావాట్ల సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు.సౌర విద్యుత్ విస్తరణ ద్వారా రైతులకు అదనపు ఆదాయం, వినియోగదారులకు పర్యావరణహిత విద్యుత్, సంస్థకు పునరుత్పాదక ఇంధన సామర్థ్య విస్తరణ అనే మూడు ప్రధాన ప్రయోజనాలను సాధించే దిశగా టీజీ ఎన్పీడీసీఎల్ ముందుకు సాగుతోందని తెలిపారు.100 మెగావాట్ల మైలురాయి సాధనతో ప్రారంభమైన ఈ ప్రస్థానం త్వరలో 300 మెగావాట్ల స్థాయికి చేరుకోనుండటం టీజీ ఎన్పీడీసీఎల్ పునరుత్పాదక ఇంధన విస్తరణకు మరో కీలక ఘట్టంగా నిలవనుందని స్పష్టం చేశారు.

## ఎయిడ్స్ నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ఎయిడ్స్ నిర్మూలన బైక్ అవగాహ నర్యాలీని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అవగాహన కల్పించడం, అపోహలను తొలగించడం, నివారణ చర్యలు పాటించడం ద్వారా ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, నివారణ మార్గాలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కోసం అనేక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి సివిల్, ప్రభుత్వ ఆసుపత్రుల వరకు అవసరమైన పరీక్షలు, వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాధి నివారణ, నియంత్రణకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో వైద్య సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , డీఎంహెచ్ఓ డా॥ మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల అనుభవమే సమాజానికి మార్గదర్శకం

**ప్రజాపక్షం/ములుగు :** వృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి మార్గదర్శకమని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం 2026ను పురస్కరించుకొని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు మాట్లాడుతూ వయస్సు శరీరానికి మాత్రమేనని, మనసుకు వయస్సుతో సంబంధం లేదని పేర్కొన్నారు. ప్రజలందరి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు రూపొందించి సంక్షేమ పాలన అందిస్తోందన్నారు. వయోవృద్ధులు డే కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. వయోవృద్ధ మహిళలు ప్రత్యేక మహిళా సంఘాల్లో చేరి ప్రభుత్వ పథకాలు, సంఘ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుటుంబ సభ్యులు వృద్ధులను ప్రేమాభిమానాలతో చూసుకోవాలని, వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థకు వృద్ధులే బలమైన పునాదులని అన్నారు. వారి అనుభవాలు, సలహాలు భావితరాలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వయోవృద్ధులను గౌరవంగా చూసుకుంటూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం వయోవృద్ధుల సంక్షేమ ప్రతిజ్ఞ చేశారు. వయోవృద్ధులను ఘనంగా సన్మానించి, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన వయోవృద్ధులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, బిడబ్ల్యూఓ ప్రేమలత, ఏపిడి శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నైనుపాకలో ఘనంగా పోషణ్ అభియాన్ ఉత్సవాలు

**ప్రజాపక్షం/చిట్యాల :** చిట్యాల మండలంలోని నైనుపాక రైతువేదికలో క్లస్టర్ పరిధిలో పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆకునూరి సునీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నైనుపాక సర్పంచ్ నక్క భాస్కర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణులకు సాంప్రదాయబద్ధంగా సీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పౌష్టికాహారం ప్రాధాన్యతపై వివరించారు. గర్భిణులు రోజువారీ ఆహారంలో పౌష్టిక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా జన్మిస్తుందని, గర్భధారణ సమయంలో వైద్యుల సూచనలు పాటిస్తూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రతి గర్భిణీకి ప్రధానమంత్రి మాతృ వందన యోజన నమోదు చేయించి, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే 0 నుండి 6 ఏళ్లలోపు చిన్నారుల్లో పోషకాహార లోపాలు, ఇతర ఆరోగ్య సమస్యలను నవచేతన యాప్ ద్వారా త్వరగా గుర్తించి, అవసరమైన వారికి రిఫరల్ ద్వారా ఆసుపత్రికి పంపే విధానంపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోషకాహార లోపాలను నివారించేందుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డి రాములు, నాపాక ఆలయ చైర్మన్ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి గోల్కొండ శ్రీకాంత్, హైస్కూల్ హెచ్‌ఎం సుధాకర్, సిఆర్‌పి తిరుపతి, సుజాత, కరుణలతో పాటు క్లస్టర్ పరిధిలో మిగతా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, వివోఏలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధిపై బిఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం

**ప్రజాపక్షం/కాటారం :** మండలకేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై బిఆర్ఎస్ నాయకడు పుట్ట మధు చేసిన విమర్శలనుకాంగ్రేస నాయకులు ఖండించారు గురువారం కాటారంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కాంగ్రేస పార్ట జిల్లా అధికార పరతినిధి పంతకాని సమ్మయ్య మండల అధ్యక్షుడు తెప్పల దేదేందర్‌రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీపాద వెజ్ అండ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు దాదాపుపూర్తయ్యాయని తెలిపారు.గతంలో బిఆర్ఎస్‌పదేళ్ల పాలనలో మార్కెట్ కమిటీ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. అభివృద్ధి పనులు జరుగుతున్నా జరగడం లేదన ఇపుట్ట మధు మాట్లాడడం సరికాదని అన్నారు.కమీషన్ల గురించి మాట్లాడే ముందు కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన విమర్శలను గుర్తు చేసుకోవాలని అన్నారు. కమీషన్లకు తావు లేకుండా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పనులు నిర్వహిస్తూ అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.పుట్ట మధు అభివృద్ధిపై చర్చించాలనుకుంటే దామరకుంటలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలపై మాట్లాడాలని అన్నారు. ప్రతిపక్షనాయకులు రాజకీయ ప్రయోజనాలకంటే ప్రజా సమస్యలు అభివృద్ధి అంశాలపై దృష్టిసారించాలని హితవు పలికారు. వాస్తవాలు తెలుసుకుని విమర్శలు చేయాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు పిల్లమరి రమేష్,కాళేశ్వరం ఆలయ డైరెక్టర్ బీసుల నర్సయ్య,మంథని డివిజన్ యువజన అధ్యక్షుడు చీమల సందీప్,గంట దేవదాస్ పాల్గొన్నారు.

## ఆసుపత్రికి సిరంజ్‌లు అందజేత

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వరాలు ఇతర అనారోగ్య సమస్యలతో వచ్చే పేద ప్రజలకు అవసరమైన సిరంజీలు కూడా అందుబాటులో లేని విషయం తెలుసుకున్న ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి సహకారంతో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ సిరంజీలను ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం సిరంజీలు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడుతున్నారని, వారికి అవసరమైన మందులు, వైద్య సామగ్రి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు కనీస వైద్య సదుపాయాలు కల్పించాలి. సిరంజీలు కూడా అందుబాటులో లేని పరిస్థితి పునరావృతం కాకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి అని కుడుముల లక్ష్మి నారాయణ ప్రజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూట్టో దంతనపల్లి నరేందర్, గుడివాడ శ్రీహరి, అలీమోద్దీన్ సయ్యద్ గోర యాకుబ్ పాషా పాల్గొన్నారు.

## ఏడాది దాటినా చీకట్లోనే పసర చౌరస్తా ..దసరాకైనా వెలుగులు వస్తాయా?

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** మేడారం సమీపంలోని పసర ప్రధాన చౌరస్తా రాత్రివేళ చీకటిమయంగా మారుతోంది సర్పంచ్ బాధ్యతలు చేపట్టి సంవత్సరం దాటుతున్న పసర చౌరస్తాలో ఏర్పాటు చేసిన వీధి దీపాలు వెలగకపోవడం పై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పండుగలు రద్దీ సమయాల్లోనైనా లైట్లు వెలిగిస్తారన్న ఆశతో ఎదురుచూస్తున్న సమస్య పరిష్కారం కావడం లేదని ప్రజలు అంటున్నారు పసర చుట్టుపక్కల దాదాపు 42 గ్రామాలు ఉండటంతో ఆయా గ్రామాల ప్రజలు నిత్యం పసరకు రాకపోకలు సాగిస్తుంటారు అంతే కాకుండా మేడారం ప్రముఖ పర్యాటక ఆధ్యాత్మిక ప్రాంతం కావడంతో మార్గంలో నిత్యం వాహనాల రాకపోకలు ఉంటాయి దీం తో పసర చౌరస్తా ఎప్పుడూ రద్దీగా ఉంటుంది పలు పత్రికల్లో పలు సార్లు వచ్చిన స్పందించని అధికారులు పాలకవర్గం ? ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుందని స్థానిక వర్గాలు చర్చించుకుంటున్నారు చీ కట్లో ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించకపోవడంతో ప్ర మాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**దసరా వేళల్లోనైనా వెలుగులు రావాలి**

దసర పండుగ సందర్భంగా మేడారం వైపు పసర వైపు రాకపోకలు మరింత పెరిగే అవకాశం ఉంది ఇలాంటి సమయంలో ప్రధాన చౌరస్తా చీకటిలో ఉండటం వల్ల ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతుందని స్థానాకులు చెబుతున్నారు ప్రజలు వాహనదారుల భద్రతను దృష్టిలో పెట్టుకుని పసర చౌరస్తాలోని వీధి దీపాలను వెంటనే మరమ్మతులు చేసి వెలిగించాలని గ్రామ పంచాయతీ అధికారులను స్థానికులు కోరుతున్నారు కనీసం దసర పండుగ నాటికైనా చౌరస్తాకు పూర్తి స్థాయిలో వెలుగులు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.